Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

ప్రచురణ : తిరుపతి | సంపుటి : 02 | సంచిక :103 | అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు | సోమవారం 13 ఏప్రిల్ 2026... | పేజీలు : 4 | వెల : 2

## విస్తరిస్తున్న

# ప్రచండ వేసవి



- ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది
- గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది
- కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది
- బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్/అమరావతి**

వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నాయి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కువ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ - మిగతా3లో



## దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

- సిలిగుడి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ బెదిరిస్తోంది
- తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఉత్తర బంగాల్‌ను నిర్లక్ష్యం చేసి మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శ
- వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!




- రాష్ట్రంలో భారీ బహిరంగ సభలు, ర్యాలీలకు ఏర్పాట్లు
- ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ బిల్లు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపిన పురందేశ్వరి

2లో

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత
- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా వ్యాఖ్యలు





## అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- అమర్‌నాథ్ వార్షిక యాత్ర వివరాలను వెల్లడించిన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్

# రైజింగ్ అమరావతి



- భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయని రైతుల ఆశాభావం
- రాజధానిపై కూటమి ప్రభుత్వ చర్యలతో మంచి ఫలితాలు
- చాలా వేగంగా జరుగుతోన్న అమరావతి పనులు
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్ట
- అమరావతి బ్రాండ్‌ను చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారన్న రాజధాని రైతులు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాజధానికి రాజముద్రతో అమరావతిపై కమ్ముకున్న మబ్బులు తొలగిపోయాయి. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకున్న 3 రాజధానుల వంటి నిర్ణయాలు ఎవరూ చేయకుండా అమరావతికి రాజ్యాంగబద్ధమైన రక్షణ లభించింది. ఫలితంగా రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆలోచిస్తున్న వారికి కూడా నమ్మకం కలిగింది. నిర్మాణ పనులు పట్టాలెక్కడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సానుకూల ధోరణి, చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి సానుకూల వాతావరణం ఏర్పడింది. ఈ పరిణామాలపై రాజధాని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జగన్ కారణంగా దెబ్బతిన్న అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసం - మిగతా3లో



## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

- పుష్కరాలకు గోదావరి జిల్లాల్లోని పురాతన ఆలయాల అభివృద్ధి
- రూ.25 కోట్లతో పనులు: మంత్రి ఆనం
- కోటిలింగాల మహదేవునిసత్రంలో పుష్కర పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన
- ఉమ్మడి జిల్లాలో రూ.23 కోట్లతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి



## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు

- అరుణాచల్‌ప్రదేశ్ అంశంలో చైనా తీరుపై భారత్ ఫైర్
- అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ మండిపాటు
- చైనా చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: కేంద్రం

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది



- లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- మహిళా రిజర్వేషన్ చట్టంపై ప్రధాని మోదీ లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఎంపీలంతా ఏకం కావాలని పిలుపు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు బీజేపీ త్రీ లైన్ విప్

## మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

- రాజకీయ లబ్ధి కోసమే: ప్రధానికి ఖర్గే లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు ప్రభుత్వం తొందరపెడుతోందని ఆరోపణలు
- ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి లెటర్



# కుప్పంలో ప్రభుత్వ సేవలపై
# నిరంతర పర్యవేక్షణకు సీఎం ఆదేశాలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఏప్రిల్ 12:**
కుప్పంలో ప్రభుత్వం అందిస్తున్న సేవలను నిరంతరం మానిటర్ చేయాలని, ఇందుకోసం పనిచేస్తున్న ప్రత్యేక తనిఖీ బృందాలు మరింత యాక్టివ్‌గా వ్యవహరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అమరావతిలో నిర్వహించిన కుప్పం అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ రూపొందించిన యాక్షన్ ప్లాన్‌తో పాటు ప్రజలకు అందుతున్న వివిధ ప్రభుత్వ సేవల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి, వాటిపై ప్రజల సంతృప్తి స్థాయి ఎలా ఉందనే అంశాలపై చర్చించారు. వివిధ సర్వేలు, ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించిన అభిప్రాయాల ప్రకారం, గతంతో పోలిస్తే ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి మెరుగైందని అధికారులు వివరించారు. గతంలో 69 శాతంగా ఉన్న సంతృప్తి స్థాయి ప్రస్తుతం 72 శాతానికి పెరిగినట్లు తెలిపారు. హాస్టళ్లు, పారిశుద్ధ్యం, రోడ్లలో గుంతల పూడిక, అన్న క్యాంటీన్లు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ప్రభుత్వ ఆస్పత్రులు, చైల్డ్ కేర్ సేవల వంటి రంగాల్లో మెరుగైన పనితీరు కనబడుతోందని పేర్కొన్నారు. మరికొన్ని రంగాల్లో ఇంకా సేవలను మెరుగు పరచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సేవల్లో మెరుగుదలపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ,ఈ పురోగతిని కొనసాగించాలని సూచించారు. అదే సమయంలో సేవల అమలులో లోపాలు ఉన్న చోట్ల ప్రత్యేక తనిఖీ బృందాలు దృష్టి సారించి, సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. సమీక్షలో భాగంగా నియోజకవర్గంలోని పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నేతాజీ రోడ్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, గోకులం షెడ్ల బిల్లుల సమస్యను తక్షణం పరిష్కరించాలని సూచించారు. విమానాశ్రయ భూసేకరణకు సంబంధించిన రైతుల పరిహారం సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. క్లస్టర్-7లో నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకూ చేరేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడా పీడీ వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

## కుప్పంలో ఘనంగా డాక్టర్ సుధీర్ జన్మదిన వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
కుప్పం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ జన్మదిన వేడుకలు కుప్పంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, వన్నియకుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, గంగమ్మ గుడి డైరెక్టర్ శరవణ, 20వ వార్డు బూత్ ఇంచార్జ్ లోకేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రావణ్, 11వ వార్డు కౌన్సిలర్ వేణు, సీనియర్ పార్టీ కార్యకర్త లోకనాథం, సురేష్, ప్రకాష్, రాజా తదితరులు పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుప్పం అభివృద్ధికి డాక్టర్ సుధీర్ చేసిన సేవలను ప్రశంసించారు. ఆయన సమాజ సేవా దృక్పథం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## సేవాస్ఫూర్తికి చిరునామా డాక్టర్ సుధీర్

### కుప్పంలో టిడిపి, కూటమి నాయకుల సందడి

## వైద్య, ప్రజాసేవలకు ప్రశంసల వెల్లువ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
కుప్పం పట్టణంలోని శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ అధినేత, కుప్పం పురపాలక సంఘం తొలి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రియ నర్సింగ్ హోమ్ ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రియ నర్సింగ్ హోమ్‌కు చేరుకుని డాక్టర్ సుధీర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వైద్యరంగంలో అందిస్తున్న సేవలను కొనియాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే కుప్పం పురపాలక సంఘం తొలి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పట్టణాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవను నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పట్టణంలోని పలువురు ప్రముఖులు, డాక్టర్ సుధీర్ అభిమానులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ధర్మకర్తకు

## అభిమాన సూచికగా చిత్రపటం అందజేత



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
వి.కోట మండలంలోని ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త సామిల్ సుబ్బన్నకు స్థానిక హిందూ స్నేహితులు అభిమానం సూచికగా చిత్రపటం అందజేశారు. మండలంలో హిందూ పెద్దగా సేవలు అందిస్తున్న సుబ్బన్న పట్ల గౌరవాన్ని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో సుబ్బన్న చేస్తున్న కృషిని అభినందించారు. హిందూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి జై శ్రీరామ్ నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## ఘనంగా వరసిద్ధ వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకం

### టిడిపి జిల్లా అధ్యక్షులు చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
ఎస్ఆర్ పురం మండలంలో నూతన శ్రీవరసిద్ధ వినాయక స్వామి వారి నూతన ఆలయ ప్రతిష్టాపన, కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కుంభాభిషేక మహోత్సవానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి పాల్గొన్నారు ఆలయ పెద్దలు వేదమంత్రోచ్చారణల మధ్య షణ్ముగం రెడ్డి గారిని ఆలయానికి ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని తెలిపారు. శ్రీ వరసిద్ధ వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని కోరుకున్నారు. అలాగే దేవాలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, జలంధర్ నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో తహసీల్దారుల బదిలీలు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
సూళ్లూరుపేట నియోజకవర్గంలో తహసీల్దారుల బదిలీలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం దొరవారి సత్రం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న శైలకుమారిని సూళ్లూరుపేట తహసీల్దారుగా నియమించారు. అదేవిధంగా నాయుడుపేట తహసీల్దారుగా పనిచేస్తున్న రాజేంద్రను దొరవారి సత్రం తహసీల్దారుగా బదిలీ చేశారు. ఇక నాయుడుపేట తహసీల్దారుగా యువరాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో నియోజకవర్గంలోని రెవెన్యూ పరిపాలనలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## సూళ్లూరుపేటలో పోలీసుల పనితీరుకు

### జ్యువలరీ వ్యాపారుల ప్రశంసలు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
సూళ్లూరుపేటలో జరిగిన జువెలరీ షాప్ దోపిడీ కేసులో పోయిన బంగారాన్ని పోలీసుల రికవరీ చేసి బాధితులు కందించడంతో ఆనందం వ్యక్తం అయింది. ఈ సందర్భంగా బాధితులు మరియు జువెలరీ షాపు యజమానులు సీఐ మురళి కృష్ణ, ఎస్సై అజయ్ బాబు లకు శాలువాలు కప్పి ఘనంగా అభినందనలు తెలిపారు. తక్కువ సమయంలోనే నిందితుని పట్టుకుని సొత్తును తిరిగి అందించడం పై పోలీసులు పనితీరును కొని ఆడారు. ఈ సంఘటనతో వ్యాపారంలో భద్రత పై నమ్మకం మరింత పెరిగింది. పోలీసులు ఇలాగే కఠిన చర్యలు కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
శ్రీకాళహస్తిలోని నగరవీధిలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ప్రతినెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష ఆధ్వర్యంల నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులు మాట్లాడుతూ తాము ఎవరికి భారం కాకూడదనే ఉద్దేశంతో తమకు ప్రతి నెల నిత్యవసరకాలను అందజేస్తూ తమను ఆదుకుంటున్న హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ భాష, హెల్పింగ్ సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్, బాబాఫరీద్, సుదా ల్యాబ్ హబీబ్, గాంధీ, సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంతబైలు గ్రామంలో ఘనంగా శ్రీమంతం కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
వెదురుకుప్ప మండలం సంతబైలు గ్రామంలో ఇంజనీరింగ్ సహాయకుడు విష్ణురెడ్డి సతీమణి హేమకు శ్రీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగు దేశం నాయకుడు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బట్టే చాణిక్య ప్రతాప్, మహిళా నాయకురాలు రామ్ కుమారి, పశు వైద్య పర్యవేక్షకుడు మధు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు.

# నేడు గ్రీవెన్స్ డే




**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
వెదురుకుప్పం మండల కేంద్రంలో రేపు ప్రజా ఫిర్యాదుల దినం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, జిల్లా కలెక్టర్ సుస్మిత్ కుమార్ హాజరుకానున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పత్రిక విలేకరులు కార్యక్రమానికి హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు పి.మోహన్ మురళి, మండల ప్రధాన కార్యదర్శి పి.శ్రీనాథ్ రెడ్డి కోరారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
పలమనేరు పట్టణంలోని దండపల్లె రోడ్డులో గల హజరత్ గంజ్ షహీద్ షవాలి జలాలుద్దీన్ బాబా దర్గా 78వ ఉరుసు మహోత్సవ పోస్టర్లను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న ఉరుసుకు విచ్చేయాలని కమిటీ సభ్యులు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలసి ఆహ్వానించారు. అందులో భాగంగా ఈ నెల 24 న గంధం, 25, 26 తేదీలల్లో ఖవాలి జరుగుతుందని కాబట్టి ఈ కార్యక్రమాలకు విచ్చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు సర్వర్, పర్వీన్, ఏజాస్, ముజీబ్ లతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నదీమ్ తదితరులున్నారు.

## ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్ అసోసియేషన్



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
గంగవరం మండలం నందు ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్ యూనియన్ చిత్తూరు జిల్లా పలమనేర్ వడ్రంగి అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి వడ్రంగి యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఇందులో సుమారుగా 70 మంది కార్పెంటర్లు పాల్గొనడం జరిగింది. వడ్రంగి పని చేసే వారికి యూనియన్ సభ్యులు ఎలా ఉండాలి అందరూ కలిసికట్టుగా ఉంటే మన పనికి ఒక విలువ ఉంటుంది. ఇప్పుడు పక్క రాష్ట్రం వారు వచ్చి మన పని చేయడం వల్ల ఇక్కడ ఉన్న వారికి పని లేకపోవడం, జరుగుతుందని అందరూ కలిసి ఒక యూనియన్ గా ఉండి మన పనులను మనమే చేసుకోవాలని తీర్మానించుకోవడం జరిగింది వడ్రంగి పని చేసే వారికి ఏదైనా ప్రాణా నష్టం జరిగితే యూనియన్ ద్వారా సహాయం అందిస్తామని తెలిపారు. అందుకుగాను యూనియన్ తరపు నుండి ఇన్సూరెన్స్ కూడా చేపిస్తాను అని చెప్పారు. ఇందులో పలువురు సీనియర్ కార్పెంటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమి కబ్జా యత్నం అడ్డుకున్న అధికారులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
వెదురుకుప్పం మండల పరిధిలోని సర్వే నెంబర్ 231లో గల సుమారు 98 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా ప్రమాదంలో ఉందన్న సమాచారం వెలుగులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సమాజ శ్రేయస్సు కోరే వ్యక్తుల ద్వారా సమాచారం అందు కున్న వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. భూమి వద్ద ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేదా ఆక్రమణలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భూమి చుట్టూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, ఇది ప్రభుత్వానికి చెందిన భూమి అని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఎవరైనా ప్రవేశిస్తే లేదా ఆక్రమణకు యత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా భూమి వద్ద పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని నిర్ణయించారు. ప్రజల తరఫున సమస్యను గుర్తించి వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేయడంలో చూపిన చొరవకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడే దిశగా ఇలాంటి చర్యలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

### 33వ మమహాభారత మహోత్సవం

# ఘనంగా ధ్వజారోహణ



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
ఎస్ఆర్ పురం మండలం ఎస్ఆర్ పురం శ్రీద్రౌపతి సమేత ధర్మరాజుల వారి ఆలయం వద్ద 33వ మహాభారత మహోత్సవం ఆదివారంతో ప్రారంభమైంది ఉదయం వృషభ లగ్నమందు శ్రీ ద్రౌపతి సమేత ధర్మ భీమా అర్జున నకుల సహదేవుల వారి ధ్వజారోహణ గణపతి పూజ యజ్ఞ పూజలు నిర్వహించారు. 12వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రతిరోజు హరికథ నిర్వహిస్తారు అలాగే 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి వీధి నాటకం నిర్వహిస్తారు అని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎత్తి రాజు నాయుడు, రాజశేఖర్ నాయుడు మాధవ నాయుడు హోటల్ కుమారి, వెంకటేష్, శేఖర్ రూప్ కుమార్ ఉభయదారులు పాల్గొన్నారు.

# రైజింగ్ అమరావతి



-మొదటిపేజీ తరువాయి

నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్నచర్యలు మంచి ఫలితాలనిచ్చాయి. ముఖ్యంగా అమరావతి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటు ఉభయసభలు రెండింటిలోనూ ఆమోదం పొందడంతో పాటు గెజిట్ కూడా విడుదల అయ్యింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి అధికారం ఉన్నాయి. దీంతో దిల్లీ అమరావతి బిల్లుపై ఆశించిన స్థాయిలో మద్దతు కూడాలభిస్తోంది. ఇది పెట్టుబడిదారుల్లో భరోసా నింపింది. ఎటుచూసినా రాజధాని పనులు జరుగుతుండడం వల్ల అమరావతి ప్రాంతం జీవకళను సంతరించుకుంటోంది. 20 వేలకు పైగా కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.

### తుదిమెరుగు దిద్దుకుంటున్నా భవనాలు

ఏడంతస్తుల సీఆర్డీఏ భవనాన్ని, దానిపక్కనే మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ విధానంలో నిర్మించారు. సీఆర్డీఏ, ఏడీసీలతో పురపాలక శాఖ విభాగాలు అన్నీ అమరావతి నుంచే పని చేస్తుండటం గమనార్హం. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గెజిటెడ్ అధికారులు, సివిల్ సర్వెంట్లు, ఎన్జీవోలు, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం అపార్ట్?మెంట్ టవర్ల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నతాధికారుల బంగ్లాల నిర్మాణాలు పూర్తియ్యాయి. ప్రస్తుతం వీటికి తుదిమెరుగు దిద్దుకుంటున్నాయి. ప్రధాన రహదారులతో పాటు జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకున్నాయి.

### అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు

ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్?ఓడీ కార్యాలయాల టవర్లను రెండు సంవత్సరాలలోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అమరావతి క్యాంటమ్ వ్యాపీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఈ భవనాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు. వాటి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఇప్పటికే గడువు కూడా నిర్దేశించారు. అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరన్న నమ్మకాన్ని బ్యాంక్?లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడిదారుల్లో కలిగించాయి. అమరావతిలో రూ.44,600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలు సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

2014 నుంచి 2019 మధ్య ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలు భూములు తీసుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఒకేరోజు 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు ప్రభుత్వం మరో 100 ఎకరాలు చొప్పున కేటాయించింది. దీంతో విస్తరణ ప్రణాళికలు కూడా అమలు చేస్తున్నాయి. భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయనే భరోసా రైతుల్లో వ్యక్తమవుతోంది.

### మరిన్ని నిధులు సమకూర్చుకోవాలి

రాజధానికి తీసుకునే రుణాలు ఎఫ్?ఆర్?బీఎం పరిధిలోకి రాకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చింది. ఇప్పటికే బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి మొత్తంగా రూ.40,887 కోట్లు రుణం అందింది. ాన్యూాా.ఖీ.జ. మరో రూ.1,500 కోట్లు, ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నుంచి మరో రూ.14 వేల కోట్లు రుణానికి ప్రతిపాదనలు పంపించారు. రైతులకు స్థలాలు కేటాయించారు. మిగిలిన భూముల్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికే బాండ్లు వంటి మార్గాల్లో మరిన్ని నిధులు సమకూర్చుకోవాలని సీఆర్డీఏ తలపోస్తోంది.

రాజధాని మీదుగా విజయవాడ బైపాస్ రహదారి నిర్మించగా, అది అందుబాటులోకి కూడా వచ్చింది. అమరావతి ఓఆర్?ఆర్? ప్రాజెక్టును 189.4 కి.మీ. పొడవునా 6 లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ రహదారిగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.దీనికి డీపీఆర్? సిద్ధమవుతోంది. భూసేకరణ మొదలైంది. తెలంగాణలోని ఎర్రుపాలెం నుంచి రాజధాని అమరావతి మీదుగా నంబూరు వరకు 57 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఇటీవలే అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఇలాంటివి మరికొన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్టను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించగలిగిందని రైతులు అంటున్నారు.

### సుర్బానా-జురాంగ్ సంస్థకు బాధ్యతలు

బిట్స్ అమరావతి క్యాంపస్‌ని వెయ్యి కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్?ఎల్?ఆర్?ఐ, నేషనల్? లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రూ.600 కోట్లతో ఏపీ ఎన్ఆర్టీ భవనం నిర్మిస్తున్నారు. ఐటీ టవర్ల నిర్మాణానికి ఎల్? అండ్ టీ సంస్థకు 10 ఎకరాలు కూడా కేటాయించింది. పలు హోటళ్లు, ఆస్పత్రులు, స్కూళ్లకు ప్రభుత్వం స్థలాలిచ్చింది. త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రాజధాని 2వ దశలో భాగంగా ఇంటర్నేషనల్ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం 2వ విడత భూ సమీకరణ కూడా మొదలైంది. 7 గ్రామాల్లోని రైతుల నుంచి 16,562 వేల ఎకరాలను సీఆర్డీఏ సమీకరిస్తోంది. మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది. అదే విధంగా వాటి బాధ్యతను సింగపూర్‌కి చెందిన సుర్బానా-జురాంగ్ సంస్థకు అప్పగించింది. అమరావతికి అన్నీ మంచి శకునములే అన్నట్లుగా పరిస్థితి ఉంది.

## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాలకు కోనసీమ జిల్లాలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుకి కృష్ణ, గోదావరి పుష్కరాలు నిర్వహించడంలో విశేష అనుభవం ఉందని ఆయన ఆధ్వర్యంలోనే మరోసారి విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్లుగానే పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజమహేంద్రవరంలో చెప్పారు.

కోటిలింగాల ఘాట్ పందిరి మహదేవుని సత్రం వద్ద 9 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన ఆరు పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరుతో కలిసి మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోదావరి జిల్లాలో 43 ఆలయాల్లో రూ. 51 కోట్ల 79 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి రామనారాయణ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా గోదావరి మహా పుష్కరాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 200 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రికి ఎమ్మెల్సీ సోమిరాజు సూచించారు. అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి, మందపల్లి శనేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రూ.16.20 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద రూ.12 కోట్లతో నిర్మించనున్న 54 గదులు, 4 డార్మెట్రీలతో శ్రీనివాసం నిర్మాణానికి, మందపల్లి మందేశ్వర శనీశ్వరస్వామివారి ఆలయం వద్ద రూ.3 కోట్లతో నిర్మించనున్న తైలాభిషేకం భవనం, రూ.1.20 కోట్లతో నిర్మించనున్న శాశ్వత అన్నదాన భవనం నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో మంత్రి ఆనం మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం జిల్లాలో రూ.23 కోట్ల 79 లక్షలతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద 24 ఆలయాలకు రూ.25 కోట్లుతో పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధూప దీప నైవేద్యాలకు 202 ఆలయాలకు రూ.10,000 చొప్పున రూ.2 కోట్ల 42 లక్షలు ప్రతి నెల విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కూటమి నేతలు పాల్గొన్నారు.

### 10 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

మరోవైపు గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015స సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతారని తెలిపారు. దేశంలో సగభాగం మహిళలు ఉన్న ఇప్పటివరకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించలేదన్నారు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదయోగ్యం లభించడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరఫున పురందేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళలు రాజకీయాల్లోకి మరింత చురుగ్గా రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేరళ ఎన్నికల్లో బీజేపీకి సీట్లు, ఓట్లు పెరగనున్నాయని పురందేశ్వరి తెలిపారు. కూటమి మహిళా నాయకులతో కలిపి రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు.

దేశ చరిత్రలో మహిళా రిజర్వేషన్ బిల్లు- నారీశక్తి వందన్ అధినీయం ఆమోదం పొందడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇది మహిళా లోకానికి ప్రధాని మోదీ అందించిన గొప్ప వరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిదా రాజు తదితరులు కొనియాడారు. సెప్టెంబర్ 2023లో కొత్త పార్లమెంట్ భవనంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు, స్త్రీ శక్తికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ బిల్లును ప్రధాని పట్టుదలతో ఉభయ సభల్లో 99.9% మద్దతుతో ఆమోదింపజేశారని విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

### 2029 నాటికి పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు

సుమారు 750 మంది సభ్యులలో కేవలం ఇద్దరు మాత్రమే దీనిని వ్యతిరేకించడం ఈ బిల్లు పట్ల ఉన్న జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనమని పీవీఎన్ మాధవ్ అన్నారు. 1996, 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చినా, చిత్తశుద్ధి లేకపోవడం కుట్రల వల్ల లోక్‌సభలో ఆమోదం పొందలేకపోయిందని విమర్శించారు. జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతిలో భారీ బహిరంగ సభలు, మహిళా స్కూటీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల మద్దతు కోసం సిగ్నేచర్ వాల్స్, మిస్డ్ కాల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, మగవారు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరారు. ఈ బిల్లులోని క్లాజులకు సంబంధించి అవసరమైన సవరణలు చేసేందుకు ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగేపార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చర్యలు తీసుకుంటారన్నారు. బిల్లుతో మహిళల జీవితాల్లో వెలుగులు : ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా మహిళలు ఇప్పటికే ఆర్థికంగా ఎదిగారని, ఆవాస్ యోజన ద్వారా ఇళ్లపై యాజమాన్య హక్కులు కల్పించి మోదీ ప్రభుత్వం భద్రతనిచ్చిందని మాధవ్ తెలిపారు. 2047 నాటికి భారత్‌ను వికసిత భారత్?గా మార్చడంలో మహిళల భాగస్వామ్యం కీలకమని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వలె ఈ బిల్లు కూడా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలను కేవలం పార్టీ పరంగానే కాకుండా, కూటమి పార్టీలైన తెలుగుదేశం వంటి మిత్రపక్షాలతో కలిసి పార్టీలకు అతీతంగా మహిళా సాధికారత కోసం ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.

## కర్నూలులోనే మూడు ప్రధానా కార్యాలయాలు

**కర్నూలు :** కర్నూలులోని రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ అమరావతికి తరలించాలని దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కోర్టుకు లాయర్ తెలిపారు. మరోవైపు లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను కూడా కర్నూలులోనే కొనసాగిస్తామని ప్రభుత్వం తెలిపింది. 2021లో కార్యాలయాల తరలింపు పిల్‌లు దాఖలయ్యాయి. తాజాగా ప్రభుత్వ క్లారిటీ ఇవ్వడంతో ఈ మూడు ముఖ్యమైన కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగనున్నాయి. కర్నూలులోనే వక్ఫ్ ట్రైబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలలో ఉన్న వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రైబ్యునల్ మినహా వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరపు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారుపరిపాలనా సౌలభ్యం కోసం ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరపు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రైబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది..

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0



**విజయవాడ :** తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ు఺ఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ు఺ఆఖ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ు఺ఆఖ యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

**నెల్లూరు :** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143



## శాంతిభద్రతల కోసం కఠినచర్యలు రౌడీషీటర్లకు
## సీఐ జయచంద్ర కౌన్సెలింగ్



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
శాంతి భద్రతలను కాపాడడం లక్ష్యంగా రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్లు, అనుమానితులకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వారికి చట్టపరమైన మార్గంలో నడుచుకోవాలని,సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. కౌన్సెలింగ్‌లో భాగంగా వారి గత ప్రవర్తనపై సమీక్ష చేపట్టి, భవిష్యత్తులో తప్పిదాలు చేయకుండా హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా నేర కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్లలో మార్పు తీసుకురావడంతో పాటు, పట్టణంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం లక్ష్యమని సీఐ తెలిపారు.

## కోడి పందెం స్థావరాలపై
## ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి,సూళ్లూరుపేట సిఐ ఆధ్వర్యంలో ఆదివారం రోజు సాయంత్రం సూళ్లూరుపేట మండలంలోని దామా నెల్లూరు గ్రామం ఔట్స్కట్స్‌లోని ఫారెస్ట్ ప్రాంతంలో కోళ్ల పందాలు ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు నదుపులోకి తీసుకున్నారు. అదనంగా వారి వద్ద నుండి నాలుగు కోళ్లు, నాలుగు కత్తులు, ఐదు మోటర్ సైకిల్‌ను మరియు 10,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలను ఎస్సై అజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
అన్నమయ్యజిల్లా పీలేరు తాలూకా క్లస్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఎన్నికలు జరిగినవి ఇందులో ప్రతాప్ అధ్యక్షులు, రమణ నాయక్ కార్యదర్శి, ఖాదర్ బాషా ట్రెజరర్,చిన్నప్ప అసోసియేట్ ప్రెసిడెంట్, హసన్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ, రెడ్డి ప్రసాద్, మాధవి, నవ కాంత్, ప్రకాష్ కుమార్, మస్తాన్, అరుణ వైస్ ప్రెసిడెంట్, భార్గవి, ప్రమీల కుమారి, ధనంజయమ్మ, రవి, శాంతా, హేమంత్ నాయక్, కుసుమ, యుగంధర్ జాయింట్ సెక్రటరీస్ శకుంతల కవిత చిట్టెమ్మ ఈసీ మెంబర్స్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్, గురు ప్రసాద్ గంగయ్య గౌడ కన్వీనర్,విద్యాసాగర్, కుసుమ, సుధాకర్,ఉమాశంకర్, రవి, నూరుల్లా,శివరామి రెడ్డి,హేమంత్ వివిధ డిపార్ట్మెంట్ చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఘనంగా కామిదొడ్డి గంగమ్మ జాతర
## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
బైరెడ్డిపల్లి మండలంలోని పెద్ద చల్లారిగుంట పంచాయతీ పరిధిలో గల కామిదొడ్డి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే ఈ జాతరకు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించడంతో పాటు దర్శనానంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు. ఆ గంగమ్మ తల్లి చల్లని చూపుతో వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండాలని అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ అమ్మవారి కృపాకటాక్షాలు మనపై చూపాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, యువ నాయకులు భువనచంద్ర గౌడ్ తదితరులు ఉన్నారు.

## శాంతిపురం మండలంలో అవగాహన కార్యక్రమం



**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
చిత్తూరుజిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం టీ. కొత్తూరు గ్రామంలో పద్మశాలి కులస్తులు నిర్వహించిన కార్యక్రమంలో పోలీసులు ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుప్పం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ యాదవ్, రాళ్లబుడుగురు సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ పాల్గొని రోడ్డు భద్రత నియమాలు, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాలు, ధైర్యస్పర్శ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆన్లైన్ మోసాలు, పోక్సో చట్టం తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి నేరాల నివారణకు పోలీసులకు సహకరించాలని సూచించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని స్వాగతించి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీ మంత్రి నారాయణస్వామి
## నివాసానికి చేరుకున్న అంబటి రాంబాబు



**పుత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
తిరుపతి జిల్లా పుత్తూరులో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి నివాసానికి మాజీ మంత్రి అంబటి రాంబాబు చేరుకున్నారు. పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న కృపా లక్ష్మి ఆహ్వానం మేరకు ఆయన అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి, కృపా లక్ష్మి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంఘ విరోధక శక్తులను అణచాల్సిన పోలీసులు తామే అలాంటి శక్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మఫ్టీలో వ్యక్తులను తీసుకెళ్లడం వంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తనను కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు పంపిన విషయాన్ని ప్రస్తావించారు. కాపు వర్గానికి న్యాయం జరిగిందా అనే అంశంపై ప్రశ్నలు లేవనెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాపులకు ప్రయోజనం కలగలేదని విమర్శించారు. జనసేన నాయకులు ఈ విషయంపై స్పందించాలని కోరారు. ప్రతిపక్షం నిరసనలు చేస్తే కేసులు పెడుతున్నారని, దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద నిరసన సమయంలో తనపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలపై కూడా స్పందిస్తూ పునరాలోచన చేయాల ని సూచించారు. నారాయణస్వామిపై గౌరవం ఉందని, కుటుంబానికి ధైర్యం కల్పించారని పేర్కొన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ బాధ్యతలు నిర్వహిస్తున్న కృపా లక్ష్మి భవిష్యత్తులో శాసనసభ్యురాలిగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు జయంతి సందర్భంగా
## గ్రంథాల ప్రచారం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
చిత్తూరు జిల్లా, కుప్పం మండలం అత్తూరు గ్రామంలో త్రైతసిద్ధాంతం – ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక, కుప్పం కమిటీ ఆధ్వర్యంలో త్రైత గ్రంథాల ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల జయంతి (ఏప్రిల్ 5)ను పురస్కరించుకుని ఆయన రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు 100కు పైగా త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గొప్ప ఆధ్యాత్మిక గురువుగా, త్రైత సిద్ధాంత కర్తగా విశేష కీర్తి పొందినట్లు తెలిపారు. హిందూ, క్రైస్తవ, ఇస్లాం మత గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లలోని అంశాలను శాస్త్రీయంగా విశ్లేషిస్తూ 100కు పైగా గ్రంథాలు రచించిన మహనీయుడని కొనియాడారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ త్రైత సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, మానవాళికి మోక్ష మార్గాన్ని చూపించిన గురువని అన్నారు. ఆయన రచనలు, ప్రసంగాలు నేటి ఆధ్యాత్మిక మార్గాన్ని సరైన దిశలో నడిపిస్తున్నాయని వివరించారు. 2021లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి ఆయనకు అవార్డు లభించడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ గ్రంథాలను ప్రతి ఒక్కరూ చదివి, అర్థం చేసుకుని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం – ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ సభ్యులు ప్రకాష్, శరవణ, శశాంక్, లోకేష్, పురుషోత్తం, రితీష్ కుమార్, వాణి, ఇందిరా, పూజ, వెంకటలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.

## పైపాల్యం గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
చిత్తూరు జిల్లా కుప్పం మండలం పైపాల్యం గ్రామపంచాయతీలో అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశాల మేరకు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పీకేఎం యూడీఏ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనలతో కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు మండల పార్టీ అధ్యక్షుడు ఎం. రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 72 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ పనులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామస్థాయిలో పారిశుధ్య లక్ష్యంగా అండర్ డ్రైనేజీ పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి దోహదపడే కార్యక్రమంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడా సలహా మండలి సభ్యుడు రామచంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మణి, యూనిట్ ఇన్‌చార్జ్ వల్లెప్ప, రెస్కో డైరెక్టర్ మురళి, మండల యువ నాయకుడు కనకరాజు, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి జైరాం, బూత్ ఇన్‌చార్జ్‌లు తీర్థగిరి, సురేష్, బరాణి, విజయ్, సి.కే. మణి తదితరులు పాల్గొన్నారు.

## వెండి కిరీటం వితరణ



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అను బంధ ఆలయమైన ఏడు గంగమ్మల అమ్మవారికి శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు వి.కామేశ్వరి సుమారు లక్ష రూపాయల విలువ చేసే వెండి కిరీటాన్ని ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బికే వెంకటే శులు సమక్షంలో ఆలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి,ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
శ్రీకాళహస్తి పట్టణంలోని జెట్టిపాలెంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంత మైనట్లు నిర్వాహకులు దేవరాజ్ జైన్ తెలిపారు. ఈ శిబిరం రాజస్థాన్ నవయువక్ మండల్, ఎంజీఎం ఆసుపత్రి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జైన్స్ ప్రేయర్ హాల్ నందు నిర్వహించారు. దాదాపు 110 మంది వరకు రక్త దానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. శ్రీకాళహస్తి వారు రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎంజీఎం హాస్పిటల్స్ మరెన్నో రక్త దాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల జైన్, అనిల్ కుమార్ జైన్, ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత!



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
రాళ్ళబూదుగూరు పంచాయతీ బండ తిప్పనపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.,86,000 చెక్కును ఆదివారం రాళ్ళ బూదుగూరుపంచాయతీ తెదేపా అధ్యక్షుడు జయరాజు,యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మణి, తెదేపా పార్టీ నాయకులు బిఎం.కుమార్, కలీం,ఎంఆర్ నారాయణ, పరమ శివమూర్తి, మురళి, పురుషోత్తం, అశోక్, అప్పి, రమేష్, పార్టీ ముఖ్యనేతలు అందించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... ఈ సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పంలో డంపింగ్ యార్డ్ శుభ్రపరిచే పనులు వేగవంతం
### నెలాఖరులోగా శుభ్రత పూర్తి.. మే నెలలో ఎం ఆర్ ఎఫ్ సెంటర్ ఏర్పాటు
### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 12:**
కుప్పం పట్టణంలోని డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరులోగా చెత్తను పూర్తిగా తొలగించి, మే నెలలో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కాలనీలోని 6 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను రీసైక్లింగ్ సంస్థ ద్వారా వర్గీకరించే ప్రక్రియ జరుగుతోందన్నారు. చెత్తను ఎరువుగా, ప్లాస్టిక్ మరియు ఇతర ప్రమాదకర వ్యర్థాలుగా విడదీస్తున్నట్టు తెలిపారు. చెత్త ద్వారా తయారైన ఎరువును రైతులు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తోటల సాగుకు ఇది ఉపయోగపడుతుందని, ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను రాష్ట్రంలోని సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇకపై పట్టణంలో తడి, పొడి, ప్రమాదకర చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఎం.ఆర్.ఎఫ్ సెంటర్ ద్వారా రోజువారీగా చెత్తను ప్రాసెస్ చేసి, సమగ్ర ఘన వ్యర్థ నిర్వహణ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఐటీసీ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు కోటి రూపాయల విలువైన యంత్రాలను అందించినట్టు తెలిపారు. అదనంగా కృష్ణదాసనపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు తడి చెత్తను తరలించే చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

### శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ధర్మకర్తకు
## అభిమాన సూచికగా చిత్రపటం అందజేత



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 12:**
వి.కోట మండలంలోని ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త సామిల్ సుబ్బన్నకు స్థానిక హిందూ స్నేహితులు అభిమానం సూచికగా చిత్రపటం అందజేశారు. మండలంలో హిందూ పెద్దగా సేవలు అందిస్తున్న సుబ్బన్న పట్ల గౌరవాన్ని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో సుబ్బన్న చేస్తున్న కృషిని అభినందించారు. హిందూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి జై శ్రీరామ్ నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143